## ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష వద్దు

### గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు



గాంధీ దవాఖానలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎం.రాజారావు

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 1 : హెచ్‌ఐవీ సోకడం ద్వారా ఎయిడ్స్ వ్యాధికి గురైన బాధితులను సమాజంలోని ఏ ఒక్కరూ వివక్షతతో చూడవద్దని అదనపు డీఎంఈ, గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు అన్నారు. గాంధీ దవాఖానలోని యాంటీ రిట్రైవల్ థెరపీ (ఏఆర్‌టీ) కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఆర్టీ కేంద్రంలో ఇప్పటివరకు 18,262 మంది హెచ్‌ఐవీ బాధితులు నమోదయ్యారని అన్నారు. ఇక్కడకు వచ్చిన వారికి హెచ్‌ఐవీ నిర్ధారణ అయ్యాక, వారికి ధైర్యం ఇచ్చేందుకు కౌన్సెలింగ్ నిర్వహించి, అనంతరం చికిత్స, ప్రతి నెలా మందులను కూడా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హెచ్‌ఐవీ సోకిన అనేక మంది రోగులకు అత్యవసర ఆపరేషన్లు నిర్వహించామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రంగోళి, మెహందీ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు, గైనకాలజిస్ట్ డాక్టర్ అంబుజ, ఏఆర్‌టీ కేంద్రం నోడల్ అధికారి, జనరల్ మెడిసిన్ విభాగం హెచ్ఓడి డాక్టర్ వినయ్‌శేఖర్, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ అర్చన, ఆర్ఎంఓ డాక్టర్ జయకృష్ణ, ఏఆర్‌టీ కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ ప్రతిమ, డాక్టర్ సునీల్‌కుమార్, డాక్టర్ శాంతి తదితరులు పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకే విధానాలపై ప్రదర్శించిన స్కిట్ అందరిని ఆకట్టుకుంది.



ఫీడింగ్ రూమ్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ రాజారావు

## నోటు బుక్‌లతో అలంకరణ



సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలోని శివాలయంలో కార్తిక మాసం పూజలు ఘనంగా జరుగుతున్నాయి. కార్తిక మాసం 18వ రోజున దాతలు సమర్పించిన నోటు పుస్తకాలు, పెన్నులతో అర్చకులు స్వామి వారిని అలంకరించిన తీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని అర్చనలు, అభిషేకాల్లో పాల్గొన్నారు.

– అమీర్‌పేట, డిసెంబర్ 1



గురువారంనాడు సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఓ పోలింగ్ సెంటర్ దగ్గర ఓటు వేయడానికి ఉన్న ఓటర్లు

# ఓటింగ్‌పై ఎందుకు అనాసక్తి

- తగ్గిన ఓటింగ్ శాతం
- ఈ ఏడాది 51.96 , గతేడాది 52.29 శాతం నమోదు
- గతంతో పోల్చుకుంటే.. తగ్గిన పోలింగ్ శాతం

ఎందుకు ఓటింగ్ శాతం తగ్గుతున్నది. ఓట్లు వేయడానికి నగర ప్రజలు ఆసక్తి చూపక పోవడానికి కారణం ఏంటి. ఏడాదికి ఏడాది ఓటింగ్ శాతం పెరగాలి..కాని ఇక్కడ ఏడాదికి ఏడాది ఓటింగ్ శాతం తగ్గుతూ వస్తుంది. ఓ పక్క ప్రజాస్వామ్య బద్ధంగా కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజకీయ నాయకులు, అధికారులు మాధ్యమాలతో పాటు వివిధ రూపాల్లో ప్రచారం చేస్తున్నప్పటికీ నగర ఓటర్లు మాత్రం బద్ధకిస్తున్నారు. ఓటింగ్ రోజున వేతనంతో కూడుకున్న సెలవు ఇచ్చినా..ముందుకు రావడం లేదు. వందకు వందశాతం ఓటింగ్ ఎప్పుడు జరుగునో వేచి చూడాల్సిందే..!

బేగంపేట్ డిసెంబర్ 1: సనత్‌నగర్ నియోజకవర్గంలో అంతంత మాత్రంగానే పోలింగ్ నమోదు అయినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిషన్‌రావు తెలిపారు. 2018లో జరిగిన ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి అంతకాకుండా పోలింగ్ శాతం మరింత తగ్గిందన్నారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 52.29 శాతం నమోదు కాగా 2023లో జరిగిన ఎన్నికల్లో 51.96 శాతం మాత్రమే నమోదు అయిందన్నారు. తొలి రెండు గంటల్లో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యల్పంగా సనత్‌నగర్‌లో నియోజకవర్గంలో కేవలం 1.02 శాతం మాత్రమే నమోదు అవ్వగా మెల్లమెల్లగా పుంజుకొని సాయంత్రం 5 గంటలకు 50.74 శాతం నమోదు అయింది. అనంతరం సనత్‌నగర్ డివిజన్‌లోని అల్లావుద్దీన్‌కోఠి బస్తీలోని కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన 223వ నెంబర్ పోలింగ్ బూత్‌లో సుమారు వంద మంది, అలాగే ఎస్సార్‌నగర్ నారాయణ కళాశాలలో ఏర్పాటు చేసిన 189వ బూత్‌లో సుమారు 150 మంది బారులు తీరి ఉండటం.. దీనికి తోడు కొంత వరకు ఈవీఎంలు మొరాయించడంతో 2 గంటల వరకు పోలింగ్ ఆలస్యం అయింది. దీంతో 5 గంటల తర్వాత మరికొంత పోలింగ్ శాతం పెరిగి చివరకు 51.96 శాతంగా నమోదు అయింది. గతంతో పోల్చుకుంటే 1శాతంకు పైగా తగ్గిందని అధికారులు పేర్కొన్నారు. ఓటింగ్ శాతం మరింత పెంచడానికి చర్యలు తీసుకున్నప్పటిjw ఓటర్లు మాత్రం ఆసక్తి చూపక పోవడంతో క్రితం కంటే తక్కుగానే పోలింగ్ శాతం నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు.



తలసాని శ్రీనివాస్‌యాదవ్ అఖండ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేయిస్తున్న మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ దంపతులు



బేగంపేట్ డివిజన్‌లోని తాతాచారి కాలనీలో మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేస్తున్న డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, పార్టీ కార్యకర్తలు

## గెలుపు కోసం ప్రత్యేక పూజలు

సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తాడని రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ దంపతులు అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్‌లు సికింద్రాబాద్ గణేష్ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తలసాని గెలుపుతో పాటు అధిక మెజార్టీ సాధిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అత్యధిక మెజార్టీతో గెలుపు సాధించాలని కోరుతూ...బేగంపేట్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్ స్వామి బేగంపేట్‌లోని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లిలో చేపట్టిన అభివృద్ధి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునే వ్యక్తి మాధవరం కృష్ణారావు అని అన్నారు. అలాంటి వ్యక్తి అఖండ విజయం సాధించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్టు వారు తెలిపారు.

– బేగంపేట, డిసెంబర్ 1

## తలసాని హ్యాట్రిక్ పక్కా!

అమీర్‌పేట్, డిసెంబర్ 1: కొద్ది రోజులుగా హోరెత్తించిన ప్రచారం.. తదనంతర ఎన్నికలు ముగియడంతో.. పోలైన ఓట్లలో తమ వాటా ఎంత ఉండబోతోందనే అంచనాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు తలమునకలయ్యారు. నగరంలో ముఖ్యమైన నియోజకవర్గాల్లో ఒకటైన సనత్‌నగర్ నుంచి బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందించిన మర్రి శశిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి కోటా నీలిమలు బరిలో నిలిచారు. గురువారం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగిన పోలింగ్ నియోజకవర్గంలో 51.96 శాతంగా నమోదైంది. నియోజకవర్గం పరిధిలో ఏయే ప్రాంతంలో పోలింగ్ ఎలా జరిగింది. ఎక్కడ ఓట్లు ఎక్కువ, ఎక్కడ తక్కువగా ఓట్లు పోలయ్యాయి.

229 పోలింగ్ బూత్‌లలో పోలైన ఓట్లు ఎవరికి అనుకూలంగా మారతాయనే విషయమై అభ్యర్థులు తమ దగ్గర ఉన్న నివేదికల ఆధారంగా అంచనాలకు వస్తున్నారు. నియోజకవర్గంలో ఉత్తరాది ప్రజానీకం ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా దృష్టి పెట్టిన బీజేపీ, తమ కంటూ స్పష్టమైన ఓటు బ్యాంకంటూ లేని కాంగ్రెస్‌లు ఎవరి అంచనాల్లో వారు మునిగి తేలుతుండగా, నియోజకవర్గం నలుమూలల్లో తనదైన మార్క్ అభివృద్ధిని పరిచయం చేసిన తలసాని పట్ల ఓటర్లు తమ పూర్తి మద్దతు పలికినట్టుగా పోలింగ్ ట్రెండ్లు సూచిస్తున్నాయంటూ బీఆర్ఎస్ క్యాడర్ ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతోంది. సనత్‌నగర్ నియోజకవర్గ చరిత్రలో ఇప్పటి వరకు లేని హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని సరికొత్త చరిత్రను సృష్టించబోతున్నారని పార్టీ క్యాడర్ గట్టిగా విశ్వసిస్తోంది.


దేవాదాయ-ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం

**శ్రీ వీర హనుమాన్ దేవాలయం**

ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, Email: svhtsproad@gmail.com

Ref. No. 4/SVHT/2023, **బహిరంగ వేలం ప్రకటన** తేది: 01-12-2023

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, శ్రీ వీర హనుమాన్ దేవస్థానం, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్ ప్రాంగణమందు వ్యాపారం చేసుకొనుటకు వీలగు షాపులు (3) సం॥ల కాలపరిమితికి లీజుకు ఇచ్చుటకుగాను **తేది: 08-12-2023 రోజున శుక్రవారం ఉ॥ 11.00 గంటలకు** దేవస్థానంయందలి మండపంనందు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున, ఆసక్తిగలవారు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి సమర్పించి ఆలయ షరతులకు లోబడి ఇట్టి వేలంలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| క్ర.సం. | వేలం వివరములు | వేలం పాట కాలపరిమితి | డిపాజిట్ |
|---|---|---|---|
| 1 | షాపు నెంబు. 6, 10 | 10-12-2023 నుండి 09-12-2026 | రూ. 50,000 |

ఇతర వివరాలకు కార్యాలయములో సంప్రదించగలరు.

సం/- **కార్యనిర్వహణాధికారి, శ్రీ వీర హనుమాన్ దేవాలయం, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్.**